క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి



యాడికి: ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి కోరారు.తాడిపత్రి పట్టణంలోని 33వ వార్డులోని నందలపాడులో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే ఆయన యాడికి మండలంలోని ఓబుళాపురం, కత్తిమానుపల్లె గ్రామాల్లో ప్రచారం చేశారు. జగనన్నను మరో సారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానంద రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, లక్ష్మిరెడ్డి, బాలగంగయ్య, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు మద్దతివ్వాలి



ఆటోడ్రైవర్లకు సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు: ఆటో, క్యాబ్, వాహన మిత్ర డ్రైవర్లు జగనన్నకు మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఐటీ విభాగం ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ యూనియన్ నాయకులను కలసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఆటో, క్యాబ్, వాహన మిత్ర డ్రైవర్లకు ఏటా రూ.10 వేల చొప్పున ఇప్పటి వరకూ ప్రభుత్వం రూ.1,307 కోట్లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు జ్ఞానేశ్వరరెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయులును గెలిపించుకుందాం



ఆత్మీయులతో మాట్లాడుతున్న ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి

శింగనమల: శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించుకుందామని ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి అన్నారు. మంగళవారం అనంతపురంలోని తన నివాసంలో మండలంలోని ఆత్మీయులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి స్థానికుడు, సామాన్యుడని, మనందరం మద్దతు తెలిపి, వీరా విజయానికి కృషి చేద్దామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. శింగనమల మండలంలో వైఎస్సార్‌సీపీకి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో నాయకులు తరిమెల రంగారెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట

యాడికి: మండలంలోని పిన్నేపల్లెలో పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అలాగే ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు రవిశంకర్‌రెడ్డి, కొండారెడ్డి, చితంబర రెడ్డి, చిన్న నారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి తదితరులు

గుత్తి: పట్టణంలోని పలు కాలనీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు విజయ భాస్కర్, కోనా నిషాంత్ రెడ్డి, సుంకం రఫి, వెల్డింగ్ రవూఫ్, శివ కుమార్, బుద్ధా తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఆందోళన

బుక్కరాయసముద్రం: మండలంలోని రేకులకుంటలో ఆర్‌జేసీ బీరు స్పిరిట్ ఫ్యాక్టరీ మూసివేయాలని గ్రామస్తులు సోమవారం ఆందోళన నిర్వహించారు. గ్రామంలో బీరు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వలన పంట పొలాలు దెబ్బ తినడం తోపాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందన్నారు. కాగా ఫ్యాక్టరీ యజమాని జేసీ రవీంద్రారెడ్డి గ్రామస్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పండి

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ
- కోటంక, బూదేడు, సంజీవపురం, క్రిష్ణాపురంలో ప్రచారం



కోటంకలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఇతర నాయకులు



జనవాహిని మధ్య ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ప్రచారం

గార్లదిన్నె: ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎవ్వరూ భయపెట్టలేరు. ప్రజలే ఆయనకు రక్షణగా నిలుస్తారు. టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి' అని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని కోటంక, బూదేడు, సంజీవపురం, క్రిష్ణాపురంలో మన ఊరు మన వీరా కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలసి వారు ప్రచారం నిర్వహించారు. ముందుగా వారు కోటంకలో కొండల్లో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపీ వర్గీయులు దాడి చేయడం సరికాదన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని భావించి ఇలాంటి ఘతుకాలకు పాల్పడుతున్నారన్నారు. కూటమిగా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీకి పరాభావం తప్పదన్నారు. అనంతరం వారు కోటంకకు వెళ్లగా ప్రజలు పూల వర్షం కురిపిస్తూ, బాణా సంచా కాల్చుతూ స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ గతంలో వలంటీర్లు సంఘవిద్రోహక శక్తులున్న చంద్రబాబు ఎన్నికల సమయం కావడంతో వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తూ నెలకు రూ.10 వేలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు, వలంటీర్ సచివాలయం వ్యవస్థ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగుతుంటే చంద్రబాబునాయుడు జనసేన, బీజేపీతో జట్టు కట్టారన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. చంద్రబాబు ఎంత మందితో పొత్తు పెట్టుకున్న ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనా రాయణ, అనంతపురంమార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, కోటంక ఉపసర్పంచు ఎల్లారెడ్డి, సుబ్బిరెడ్డి, తాతి రెడ్డి, సర్పంచు శివయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బండి లలిత, శ్రీనివాసులునాయక్, నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రికి బూదేడు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పల్లె నిద్ర చేశారు.

నేడు వీరా ప్రచారం

శింగనమల: మండలంలో మంగళవారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ సోమవారం తెలిపారు. బందార్లపల్లిలో 7.30కు ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి సలకంచెరువు, ఇరువెందల, నాయనవారిపల్లి, రాచేపల్లి, ఆనందరావుపేట, నిదనవాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. నిదనవాడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి

గుత్తి రూరల్/పెద్దవప్పూరు: ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఐలు వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గుత్తి మండలంలోని తొండపాడు, జక్కలచెరువు గ్రామాల్లో సీఐలు గ్రామ సభలు నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. అనంతరం ఫ్యాక్షన్ గ్రామమైన తొండపాడులో సీఐలు సిబ్బందితో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు నబీరసూల్, ఆశాబేగం పాల్గొన్నారు. అలాగే పెద్దపప్పూరు మండలంలోని అమ్మలదిన్నె, కొత్తపల్లి,నారాపురం, సోమనపల్లి, ధర్మాపురం, తిమ్మనచెరువు గ్రామాల్లో సోమవారం తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, సీఐ రోషన్, ఎస్‌ఐ శరత్ చంద్రల నేతృత్వంలో కేంద్రపోలీసు బలగాలు ఆయా గ్రామాల్లో కవాతుచేశారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైఎస్ జగన్ రియల్ హీరో



వైఎస్సార్‌సీపీలో చేరిన యర్రగుంట్లపల్లి గ్రామస్తులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి రియల్ హీరో అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు, పవన్ రీల్ హీరోలుగా మారుతూ చెప్తున్న డైలాగులను ప్రజల పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి బస్సు యాత్రకు తరలివస్తున్న జన సముద్రంతో టీడీపీ కూటమి వెన్నులో చలి పుట్టుకొస్తుందన్నారు. ఎలాగైనా బస్సు యాత్రను ఆపాలన్న దురుద్దేశంతో టీడీపీ కూటమి నాయకులు సీఎంపై హత్యాయత్నానికి కుట్ర పన్నారన్నారు. ఇలాంటి ఎన్ని దాడులు జరిగినా సీఎం జగన్ భయపడరన్నారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ముందుకు వెళ్తారన్నారు. జగన్ సునామీలో టీడీపీ కూటమి కొట్టుకుపోతుందన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో 20 కుటుంబాలు పార్టీలో చేరిక

స్థానిక కార్యాలయంలో సోమవారం తాడిపత్రి మండలం యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో జయరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాము, రాజు, రమణారెడ్డి, మనోహర్, బలరామిరెడ్డి, సుధాకర్, పుల్లారెడ్డి, ఆది, కేశవ్‌తో పాటు పలు కుటుంబాలు సభ్యులున్నారు. కార్యక్రమంలో శింగనమల ఎన్నికల ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత పాల్గొన్నారు.

జేసీ మాటలను నమ్మకండి

జేసీ ప్రభాకర్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. పట్టణంలోని విజయనగర్ కాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి యోగక్షేమాలపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో మాట్లాడుతూ ఆరోగ్యం ఎలా ఉందని అడిగారు. మీరుండగా మాలాంటి ముసలివాళ్లకు లోటు లేదంటూ చెప్పడం కనిపించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు పథకాలు, జేసీ మాయమాటల వల్ల గతంలో ఎన్నో విధాలుగా ప్రజలు నష్టపోయారన్నారు. తాడిపత్రిలో అభివృద్ధి జరగలేదంటే జేసీ కారణమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు.

మనస్పర్థలు వీడి పార్టీ గెలుపు కోసం పనిచేయండి

ఎన్నికలకు కేవలం 26 రోజులు మాత్రమే సమయం ఉందని, మనస్పర్థలు వీడి ఐకమత్యంతో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం యాడికి మండల నాయకులతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమావేశమయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో విజయం సాధించాలంటే అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. టీడీపీ అరాచకాలను ప్రజలకు వివరించి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేలా చైతన్యం చేయాలన్నారు. టీడీపీకి ఓటు వేయడం వల్ల సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని వివరించాలన్నారు. కార్యక్రమంలో యాడికి మాజీ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెద్దపప్పూరు: తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, చిక్కేపల్లి, నామనాంకపల్లి, షేక్‌పల్లి, ధర్మాపురం, సోమనపల్లి, నారాపురం, కొత్తపల్లి, అమ్మలదిన్నె గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం తెలిపాయి. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేయనున్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



గుత్తి మండలం గొందిపల్లిలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వైవీఆర్



గుంతకల్లులో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన 27వ వార్డు నాయకులు

- ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి రూరల్: రాష్ట్రాభివృద్ధితో పాటుగా సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కె.ఊబిచెర్ల, కరిడికొండ, జక్కలచెరువు, గాజులపల్లి, గొందిపల్లి, ఎంగిలిబండ గ్రామాల్లో ఎమ్మెల్యే వైవీఆర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. సీఎం జగన్ గ్రామాల్లో సచివాలయాలను నిర్మించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. సీఎం జగన్ మహిళలకు పెద్దపీట వేసి అన్ని పథకాలు వారికే అందించారన్నారు. ప్రశాంతతకు మారుపేరైన గుంతకల్లు నియోజకవర్గంలోకి జయరాం లాంటి దుష్టశక్తులు ప్రవేశించాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేదంటే తమ ఆస్తులు, భూములు, స్థలాలు కబ్జాలకు గురవుతాయన్నారు. పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్లకుంట రమేష్‌బాబు, చిదంబరి, వాసుదేవరెడ్డి, మస్తాన్, నాయకులు కృష్ణమోహన్‌నాయుడు, మునగాల శివ, కాశీం, కంబయ్య, ఇబ్రహీం, రాజన్న, రంగస్వామి, రంగన్న, హనుమంతు, పుల్లారెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, మంజునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

గుత్తి రూరల్: మండలంలోని గొందిపల్లిలో జనసేన పార్టీకి చెందిన 12 కుటుంబాల వారు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ, మధు, ఓబుళరెడ్డి, ఓబుళపతి, కృష్ణారెడ్డి, ఎన్.ఓబుళపతి, బాలరాజు, శ్రీనివాసులు, కిరణ్, నరశింహులు, ప్రకాష్, సురేంద్రలు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు యాదవ్, స్థానిక నాయకులు ప్రభాకర్ యాదవ్, కృష్ణయ్య, రామాంజనేయులు, రాజగోపాల్, రంగయ్య, బాలకృష్ణ, రాము, శ్రీనాములు, చిన్న ఓబుళపతి, చిన్ననాగిరెడ్డి, కంబగిరిస్వామి, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్, మల్లయ్యయాదవ్, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 120 మంది చేరిక

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 27వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ యువనేత పెయింటర్ దాసరి హరిబాబు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేనకు చెందిన 120 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పురుషోత్తమ్, మహేష్, శ్యామ్, షమీర్, శ్రీనివాసులు, శ్రీకాంత్, రాఘవేంద్ర, శేషాద్రి, కల్పన, పద్మ, విజయలక్ష్మికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు ధనుంజయ, కుమారి, లక్ష్మీనారాయణ,జగదీష్, శివశంకర్, వాల్మీకి రవి తదితరులు పాల్గొన్నారు.

వైవీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

గుంతకల్లుటౌన్: నియోజకవర్గ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేయడమే కాకుండా వైవీఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని వివిధ వార్డులకు చెందిన వలంటీర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని 4,6,8,18,30 వార్డులకు సంబంధించిన 59 మంది వలంటీర్లు రాజీనామా చేసి ఆ లేఖలను అడ్మిన్ సెక్రటరీలకు అందజేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వైవీఆర్‌ను కలిసి మద్దతు తెలిపారు. జగనన్నను గెలిపించడానికి తమ ఉద్యోగాలకు రాజీనామా చేసిన వాలంటీర్లను ఎమ్మెల్యే వైవీఆర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు జింకల సుజాత, దర్గాచెన్నమ్మ, అరుణ, మాచర్ల సుజాతమ్మ, చాముండేశ్వరిలు అభినందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, వార్డు ఇన్‌ఛార్జ్‌లు మాచర్ల శివ, దర్గానాయుడు,హరి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: మండలంలోని కండ్లపల్లి గ్రామ సచివాలయానికి చెందిన ఒక వలంటీరు సోమవారం తన వలంటీరు పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఏ శ్రీనివాసరావుకు వలంటీరు కుమార్ తన రాజీనామా పత్రం సమర్పించారు. గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డిని, సీఎం జగన్‌ను అఖండ మెజార్టీతో గెలుపించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం



ప్రచారం నిర్వహిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి: జగనన్న ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందని, మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడంతో పాటు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ 2వ వార్డు కౌన్సిలర్, మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా అభ్యర్థించారు. సోమవారం ఆయన పట్టణంలోని 2వ వార్డులో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన యాసీన్ వలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం నాయకులు, వక్ఫ్ బోర్డు సభ్యులతో కలసి రాయచూరు వీధి, నసీరుద్దీన్ స్ట్రీట్, రామచంద్రా లాడ్జి సందు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. నవరత్న పథకాలతో పాటు మరెన్నో హామీలను నెరవేర్చి సంక్షేమ పాలన సాగిస్తున్న జగన్‌ను మరోమారు ఆదరించాలని కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ వలి, వైస్ చైర్మన్ చిచ్చా మాబాషా, నాయకులు రియాజ్, వలి, మాయకుంట నూరి, ముస్లింలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు సీతారాముల కల్యాణం

గార్లదిన్నె/యల్లనూరు: గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఆర్ఎస్ అగ్రహారం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈనెల 17న సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి 11గంటల నుంచి భజన కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లి రామాలయంలో సీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అర్చకుడు శేషగిరిశర్మ తెలిపారు. కార్యక్రమనాఇకి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుటుంబం హాజరవుతుందన్నారు.

రేపు ఇరుసు పందెం

బుక్కరాయసముద్రం: మండలంలోని ఓపెన్ ఎయిర్ జైలు వద్ద పీఏ కాలనీలో బుధవారం శ్రీరామి నవమి పండుగ సందర్భంగా ఇరుసుల పందెం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు అందజేస్తామన్నారు.

టీడీపీ ప్రచారంలో ఎండీఎం ఏజెన్సీ వంట మనిషి

గుత్తి: పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ లో వంట మనిషిగా పని చేసే సంజమ్మ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి సోమవారం టీడీపీ నాయకుల ప్రచారంలో పాల్గొన్నారు. చెర్లోపల్లి కాలనీలో టీడీపీ నేత గుమ్మనూరు నారాయణతో కలసి ఆమె ప్రచారం నిర్వహించారు. కోడ్ ఉల్లంఘించి సంజమ్మ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పుట్లూరు: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మల్లికార్జున స్వామి సూచించారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫారం-12డీ దరఖాస్తుతో పాటు ఓటరు ఐడీ, ఆధార్‌కార్డు, ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ కాపీని అందించాలన్నారు. ఎంపీడీఓ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

పెద్దవడుగూరు: మండలంలోని చిత్రచేడులో విద్యుదాఘాతంతో వన్నూర్‌వలి అనే వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. పొలంలో వరి గడ్డి కోత కోసే మిషన్ పని చేస్తుండగా విద్యుత్ తీగలు అడ్డంగా ఉన్నాయని విద్యుత్ తీగలను కట్టెతో ఎత్తుతుండగా.. తీగలు తెగి తలపై పడటంతో షాక్ కు గురయ్యాడు. స్థానికులు అతడిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం

గుంతకల్లు: అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఏడీఆర్ఎం యూ.సుధాకర్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డీఈఎన్ కోర్డినేషన్ అక్కిరెడ్డి, సీనియర్ డీసీఎం మనోజ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ గుంతకల్లు డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

డీ మస్టర్ తనిఖీ చేయండి

యల్లనూరు: ఉపాధి పనులకు సంబంధించి డీ మస్టర్ తనిఖీ చేయాలని తాడిపత్రి క్లస్టర్ ఏపీడీ వెంకటరత్నం సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఏపీడీ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలన్నారు. పని ప్రదేశంలో డీమస్టర్ తనిఖీలు చేయాలన్నారు. యల్లనూరు ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. రైతులు పండ్ల మొక్కలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరరాజు, ఏపీఓ షబ్బీర్‌బాషా, ఈసీ బబ్లు, టీఏలు ప్రతాప్, జయరాం, శ్రీనివాసులు, అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సీఎంపై హత్యాయత్నం హేయం

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై యత్నాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి శ్రీనివాసుల నాయక్ అన్నారు. సోమవారం ఆయన బూదేడులో విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణ చూసి టీడీపీ వర్గీయులు ఓర్వలేక భౌతిక దాడులు చేయిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటుతో టీడీపీకి బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, కిశోర్‌బాబు, శంకర్, గంగయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి



పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలె తోడుగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సీనియర్ నాయకుడు గూడూరు సూర్యానారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'అయ్యవారుపల్లి చెరువును కాపాడాలి'

గుంతకల్లు రూరల్: మండలంలోని అయ్యవారుపల్లికి ప్రధాన నీటి వనరుగా ఉన్న చెరువు రోజురోజుకూ ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో చెరువును కాపాడాలని కోరుతూ గ్రామస్తులతో కలసి మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి సోమవారం ఆర్ఐ రాజేష్‌కు వినతిపత్రం అందజేశాడు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 28లో 6.54 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు అన్యాక్రాంతమవుతోంన్నారు. ఆక్రమణల కారణంగా చెరువు నీటి సామర్థ్యం భారీగా తగ్గిపోయిందన్నారు. భారీ వర్షాలు కురిసి పెద్ద ఎత్తున వర్షపునీరు చెరువులోకి వస్తే.. ఆనీరు లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్సీ కాలనీని ముంచేసే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని, చెరువును పరిరక్షించాలని కోరారు.

పాఠశాల, ఎమ్మార్సీకి వాటర్ డిస్పెన్సర్ల వితరణ

యాడికి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ఎమ్మార్సీ కార్యాలయానికి దాదాపు రూ.25 వేలు విలువ చేసే రెండు వాటర్ డిస్పెన్సర్ పరికరాలను రాయల చారిటబుల్ ట్రస్టు సభ్యులు సోమవారం వితరణ చేశారు. రాయలచెరువు గ్రామానికి చెందిన రాయల చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ రాజేశ్వరి వాటిని ఎంఈఓ కాశెప్ప చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగన్న, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.